

15 లక్షల విలువ గల ఫోన్లు రికవరీ

బాధితులకు అందజేసిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: ఎవరైతే వారి ఫోన్లను పోగొట్టుకున్నారో వాళ్ళు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సీఈఐఆర్ జీవోవీ.ఇన్ అనే పబ్లిక్ వెబ్ సైట్ లో ఫోన్ను తిరిగి పొందుటకుగాను బ్లాకింగ్ రిక్వెస్ట్ ను రిజిస్టర్ చేసుకున్న యెడల, ఆ రిక్వెస్ట్ ను మేము రిసీవ్ చేసుకుని, తేదీ జూన్ 21 తేది నుండి సుమారు 100 కు పైగా ఫోన్లను రికవరీ చేసి ఆ ఫోన్లను పోగొట్టుకున్న భాదితులకు జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి చే జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతు... రికవరీ చేసిన ఫోన్ల మొత్తం విలువ సుమారు 15,00,000/- ఉంటుందని తెలిపారు. ఇప్పటి వరకు మొత్తంగా 618 ఫోన్లను రికవరీచేసి బాధితులకు ఇవ్వడం జరిగినది.సుమారు వాటి యొక్క విలువ 79,00,000/- వరకు ఉంటుందిన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ డా.జి ప్రేమ్ కాజల్, సైబర్ సెల్ సిఐ టి. శ్రీను మరియు సైబర్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యాన పంటలకు ఊతం.. బకాయిలు చెల్లించిన ప్రభుత్వం

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: ఉద్యాన పంటలకు ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సాహం అందించే దిశగా అధిక మొత్తంలో నిధుల విడుదల చేసిందని జిల్లా కలెక్టర్ శ్రీ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. శుక్రవారం ఆయన జిల్లా ఉద్యానవన శాఖాధికారి ఆర్ వి వి ప్రసాద్ తో కలిసి మాట్లాడుతూ గడిచిన 2021 - 2023 సంవత్సరాల మధ్య శ్రీకాకుళం జిల్లాలో ఉద్యానవన శాఖకు నిర్దేశించిన భౌతిక లక్ష్యాలకు అనుగుణంగా రైతులకు చెల్లించాల్సిన ఆర్థిక సహాయాన్ని వారి బ్యాంకు ఖాతాలకి జమ చేస్తున్నట్లు తెలిపారు. నేషనల్ మిషన్ ఫర్ ఆయిల్ ఫామ్ పథకంలో జిల్లాలో కొత్తగా ఆయిల్ ఫామ్ నాటిన రైతులకు సబ్సిడీతో కూడి ఆయిల్ ఫామ్ మొక్కలు పూర్తి రాయితీతో 1430 హెక్టార్లలో అందించామన్నారు. అలాగే 814 హెక్టార్లలో ఆయిల్ ఫామ్ సాగు చేసేందుకు ఎరువు నిమిత్తం వారి బ్యాంకు అకౌంట్లకు పిఎఫ్ఎంఎస్ ద్వారా జమ చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటి వరకు రూ.28.33 లక్షలు జమ అయిందని, అలాగే సమీకృత ఉద్యాన అభివృద్ధి పథకం క్రింద మామిడి, జీడిమామిడి, జామ, డ్రాగన్ ఫ్రూట్, ప్లాస్టిక్ మల్చింగ్, కోకో, సంకరజాతి కూరగాయల పెంపకం సాగు చేసే రైతులకు రూ.86.87 లక్షలు సబ్సిడీ మొత్తం అందచేయుటకు నిధులు విడుదల చేసామని కలెక్టర్ తెలిపారు. ఇందులో ఇప్పటి వరకు రూ.73.03 లక్షలు రైతుల ఖాతాలకు పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్ మెంట్ సిస్టమ్ ద్వారా జమ చేసినట్లు చెప్పారు. అలాగే రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం (ఆర్కేవివై) పథకం ద్వారా జిల్లాలో నెలకొల్పిన వివిధ ఉద్యాన పంటల సేకరణ కేంద్రం నిర్మాణానికి ఒక్కో సెంటరుకు రూ.11.25 లక్షల చొప్పున జిల్లా వ్యాప్తంగా 29 కలెక్షన్ సెంటర్లకు రూ.200.25 లక్షలు ఇదే వరకే రైతు సంఘాలకు ఖాతాలలో జమ చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పుడు మరో విడతలో రైతు సంఘాలకు రూ.95 లక్షలు ఇచ్చామని, అలాగే శీతల గదుల నిర్మాణాల కోసం ఒక్కో నిర్మాణానికి రూ.9.37 లక్షల చొప్పున 9 నిర్మాణాలకు ఇది వరకే రూ.59.37 లక్షలు సంఘాలకు ఇచ్చి, తాజాగా మరో విడతలో రూ. 25 లక్షలు విడుదల చేశామన్నారు. ఇంకా మిలిగిన రైతులకు మరొక విడతలో రాయితీ సొమ్ము అందిస్తామని కలెక్టర్ తెలిపారు. మొత్తంగా శ్రీకాకుళం జిల్లాకు ఉద్యానవన శాఖ ద్వారా ఇప్పటి వరకు రైతు సంఘాలకు, రైతులకు కలిపి అన్ని పథకాలకు రూ.5.18 కోట్ల నిధులు విడుదల చేసి రైతులకు అతి పెద్ద ప్రోత్సాహకాలు అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

కంప్యూటర్లు వితరణ

విశాలాంధ్ర-రణస్థలం: రోటరీ క్లబ్ సైబరాబాద్, ఎటీ అండ్ టి సహకారంతో రోటరీ క్లబ్ అఫ్ సైబరాబాద్ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ మరియు ఎటీ అండ్ టి అసోసియేషన్ డైరెక్టర్ అయిన పిసిని వెంకట సత్యనారాయణ సౌజన్యంతో కోష్ట లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిసిని జగన్నాధం నాయుడు యువ నాయకులు పిసిని హరికృష్ణ ఆధ్వర్యంలో కోష్ట గ్రామంలో రణస్థలం మండలం లో గల 41 ప్రభుత్వ పాఠశాలలకులి కంప్యూటర్లు స్థానిక శాసన సభ్యులు నడుకుదుటి ఈశ్వరరావు చేతులు మీదుగా పంపిణీ చేయడం జరిగింది. శాసన సభ్యులు యన్ ఈ ఆర్ మాట్లాడుతూ ఉన్న ఊరిని కన్న తల్లిని ఎప్పటికి మర్చిపోకూడదని ఉన్న ఊరికి సేవ చేస్తే ఆ దేవుని సేవే అని కొని యాడారు. సభాధ్యక్షులు జగన్నాధంనాయుడు మాట్లాడుతూ పుస్తకాలు, పెన్నులు, భగవద్గీత లు అందజేయడం శుభపరిణామం అన్నారు. వెంకటసత్యనారాయణ మాటాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు డిజిటల్ ఎడ్యుకేషన్ అభివృద్ధి చేయాలనే తలంపుతో రోటరీ క్లబ్ మరియు ఎటీ అండ్ టి సౌజన్యంతో ఈ రణస్థలం మండలం లో 100 కంప్యూటర్లు ఇవ్వాలనే లక్ష్యంపెట్టుకున్నాని తెలిజేశారు. ఈ కార్యక్రమం లో రోటరీ క్లబ్ శ్రీకాకుళం అధ్యక్షులు సభ్యులు మరియు ఎంపీటీసీ ఆసిరినాయుడు, ఎంపీటీసీ పైడి అప్పుడుదొర, మరియు కూటమి నాయకులు, కోష్ట పంచాయతీ సచివాలయం సిబ్బంది, నాలుగు గ్రామాల కార్యకర్తలు యువకులు మహిళలు పెద్దసంఖ్య లో పాల్గొన్నారు.

పారశిల్లి ఎస్ఎంసీ ఛైర్మన్‌గా గౌరినాయుడు

ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లకు అభినందిస్తున్న సర్పంచ్, కిరణ్‌చంద్ పట్నాయిక్

విశాలాంధ్ర- నరసన్నపేట: మండలంలో పారశిల్లి ఎం.పి.పి పాఠశాల స్కూల్ మేనేజిమెంట్ ఛైర్మన్‌గా భైరి గౌరినాయుడు ఏకగ్రీవంగా గురువారం ఎన్నికయ్యారు. వైస్ ఛైర్మన్‌గా, గంగల లక్ష్మీ ఎన్నికయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, బి.తవుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. అనంతరం పంచాయితీ సర్పంచ్, డబ్బీరు కిరణ్‌చంద్ పట్నాయిక్ మాట్లాడుతూ ఎస్.ఎమ్.సి ఎన్నికలకు సహకరించిన విద్యార్థుల తల్లితండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి, గ్రామపెద్దలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేస్తున్నానని తెలిపారు. అలాగే ఎన్నికైన ఛైర్మన్, వైస్‌ఛైర్మన్‌లకు అభినందనలు తెలియచేసి, వారిరువురూ పాఠశాల అభివృద్ధికి కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లితండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగాన్ని కాపాడుకుందాం...

విశాలాంధ్ర -శ్రీకాకుళం టౌన్: క్విట్ ఇండియా దే స్ఫూర్తితో కార్పొరేట్ కంపెనీలు నుండి వ్యవసాయ రంగాన్ని కాపాడుకుంటామని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ తాండ్ర.ప్రకాష్, ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.మోహనరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు సి.హెచ్.అమ్మన్నాయుడు అన్నారు. క్విట్ ఇండియా దే సందర్బంగా కేంద్ర బిజెపి ప్రభుత్వ రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా, సిఐటియు ఆధ్వర్యంలో శ్రీకాకుళంలో పాతబస్టాండ్ వద్ద గల రిలయన్స్ స్మార్ట్ పాయింట్ ముందు క్విట్ కార్పొరేట్ నినాదంతో నిరసన తెలిపారు. ఎన్.జి.ఒ.హెూమ్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సంఘాలు నాయకులు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని, స్వామినాథన్ కమిషన్ సూచన ప్రకారం పంటలకు మద్దతు ధరలు కల్పిస్తామని బహిరంగ సభలలో స్వయంగా చెప్పారని అన్నారు. అధికారంలోకి వచ్చాక ఆ హామీలు అమలు పరచకపోగా మొత్తం వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ కంపెనీలకు అప్పగించేందుకు మూడు వ్యవసాయ నల్ల చట్టాలను చేసింది. ఆ చట్టాలు అమలు అయితే మార్కెట్ సంస్థల కొనుగోలు ఉండదని రైతులు భూములు కార్పొరేట్ ల పరం అవుతాయని, రైతులు తమ భూములలోనే కార్పొరేట్ కంపెనీలకు పాలేరుల లాగా మారిపోతారని గ్రహించిన రైతాంగం 13 మాసాలు అనేక నిర్బంధాలను ఎదుర్కొని శాంతియుతంగా పోరాడి ఆ చట్టాలను రద్దు చేయించగలిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అల్లు.మహాలక్ష్మి, ఎమ్.ఆదినారాయణ మూర్తి, కె.సూరయ్య, నగర కన్వీనర్ టి.ప్రకాష్, రైతు కూలీ సంఘం నాయకులు తాండ్ర.అరుణ, కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి పోలాకి.ప్రసాదరావు, భవిరి.కృష్ణమూర్తి, రైతు నాయకులు టి.నందోడు, ఇఫ్టూ నాయకులు ఎన్.నీలంరాజు, ఎఐకెకెఎమ్ఎస్ జిల్లా కార్యదర్శి సురేష్ కుమార్, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ కు బౌద్ధ మార్గం ప్రతినిధులు విరాళం

విశాలాంధ్ర -సంతబొమ్మాలి: టీడీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నడపబోవు అన్న క్యాం టీన్ కు నిర్వాహణకు బౌద్ధమార్గం ప్రతినిధులు 50 వేలు విరాళాన్ని రాష్ట్ర వ్యవసాయ మత్స్య శాఖ, డైరీ మార్కె టింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు కు శుక్రవారం అందజేశారు. సంతబొమ్మాలి మండలం మూలపేట గ్రామానికి జీరు సుందరరావు కుమార్తె వివాహానికి వచ్చిన మంత్రి అచ్చంనాయుడు కు బుద్ధి మార్గం ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ధూపాన వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సంతబొమ్మాలి మండలం మాజీ పి ఎస్ సి ఎస్ అధ్యక్షులు రాంప్రసాదరావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు భీమారావు, సుగ్గు చెన్నారెడ్డి తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, బౌద్ధ మార్గం ప్రతినిధులు పాల్గొన్నారు.

వివాహాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ఈ నెలలో జిల్లాలో జరిగే వివాహాలల్లో బాల్య వివాహాలు జరగకుండా జిల్లా అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నట్టు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఏపి ఎస్సిపిసిఆర్ సభ్యులు) గొండు సీతారాం తెలిపారు. శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 10, 11, 15, 17, 18, 22, 23, 24, 28 తేదీలు వివాహాలు జరుపుకునేందుకు శుభ ముహూర్తాలని, అలాగే 17, 18 వ తేదీల్లో అత్యంత అనుకూల శుభ ముహూర్తాలని బహుళ ప్రచారం జరుగుతోందని అన్నారు. ఆయా ముహూర్తాల్లో శ్రీకాకుళం జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ బాల్య వివాహాలు జరగకూడదనే లక్ష్యంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని స్త్రీ,శిశు సంక్షేమ శాఖ, దేవాదాయ ధర్మాదాయ, పోలీసు, వార్డుల సచివాలయ శాఖలకు, గ్రామీణాభివృద్ధి, రెవెన్యూ, పంచాయతీ రాజ్, మున్సిపల్, సమాచార పౌర సంబంధాల శాఖ,జిల్లా బాలల సంరక్షణ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నట్టు చెప్పారు. ముఖ్యంగా దేవాదాయ అధీనం లోని ప్రముఖ దేవాలయాలు,కళ్యాణ మండపాలు, గ్రామాల్లో జరగబోతోన్న ప్రతీ వివాహానికి వధువుకు 18 ఏళ్లు, వరుడుకి 21 ఏళ్లు నిండిన తరువాత మాత్రమే వివాహాలు జరిగేలా ఆయా గ్రామస్థాయి అధికారులు, కళ్యాణ మండపాలు యాజమాన్యాలు వయస్సు నిర్ధారిత పత్రాలు సూక్ష్మ రూపంలో పరిశీలన జరపాలన్నారు. నకిలీ ఆధార్ కార్డులు, విద్యార్హతల ధ్రువీకరణ పత్రాలపై సమగ్ర పరిశీలన జరిపేల చర్యలు చేపట్టాలని సూచించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ రాష్ట్రంలో శత శాతం బాల్య వివాహాలు జరగకుండా ప్రణాళికాయుతంగా అడు గులు వేస్తున్నాయని అన్నారు. అలాగే ఇటువంటి వివాహాలపై తమ కమిషన్ డేగ కళ్ళతో గమనిస్తుందని, ఆధారాలతో పాటు (ఏపీఎస్సీపీసీఆర్ 2018 జీమెయిల్ డాట్‌కాం) మెయిల్ కు వివరాలు అందిస్తే సత్వరమే కమిషన్ ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర శాఖల ఉన్నతాధి కారులకు సత్వర ఆదేశాలు జారీచేసి ఆయా వివాహాలను నిలువరిం చేందుకు సిద్ధంగా ఉన్నట్టు సీతారాం తెలిపారు.

శ్రీకాకుళం స్వచ్ఛ శ్రీకాకుళం కావాలి : ఎమ్మెల్యే గొండు

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: పట్టణం పచ్చదనం పరిశుభ్రత లో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపాలని ఇందుకు స్వచ్ఛంద సంస్థలు చేయూత ఇవ్వాలని గొండు శంకర్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో హర్ష వల్లి లయన్స్ క్లబ్ శ్రీకాకుళం వారు ముద్రించిన జాతీయ కీటక జనిత వ్యాధి నియంత్రణ కరపత్రాలను విడుదల చేశారు. డెంగ్యూ, మలేరియా వ్యాప్తికి దోమలు కారణమని, చెత్త నిలువలు లేకుండా జాగ్రత్త పడాలని కోరారు. చల్లా ఓబులేసు కమిషనర్ నగరపాలక సంస్థ శ్రీకాకుళం మాట్లాడుతూ పచ్చదనం పరిశుభ్రత కోసం ఒక్కో వార్డును దత్తత తీసుకుంటూ ,ఇంటింటికీ తిరిగి ప్రజలను చైతన్య పరిచే కార్యక్రమం దశలవారీగా చేపట్టాలని హర్ష వల్లి లయన్స్ క్లబ్ సభ్యులకు సూచించారు. ముందుగా పట్టణంలో మలేరియా, డెంగ్యూ వ్యాధుల పట్ల ముద్రించిన కరపత్రాలను శ్రీకాకుళం పట్టణంలో ఇంటింటికీ పంపిణీ చేస్తామని లయన్ వావిలపల్లి జగన్నాథ నాయుడు అధ్యక్షుడు హర్షవల్లి లయన్స్ క్లబ్ శాసన సభ్యునికి తెలిపారు. హర్ష వల్లి లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ హారికా ప్రసాద్ తమ క్లబ్ శ్రీకాకుళం పట్టణంలో గత ఏడాది చేపట్టిన ప్రజా ప్రయోజక కార్యక్రమాలను శాసన సభ్యునికి మరియు కమిషనర్ కి సోదాహరణంగా వివరించారు. కార్యక్రమంలో లయన్ మణిశర్మ కార్యదర్శి, చందక నీహార్ నాయుడు పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

దాడి చేసిన వారి పై కఠినచర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-హిరమండలం: విజయవాడలోరాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం పై జరిగిన దాడికి నిరసనగా హిరమండలం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరసన తెలియజేస్తూ గురువారం రాత్రి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం పై దాడి చేసిన వారిపై చర్య తీసుకోవాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ భారతదేశ ప్రజల ఆరాధ్య దైవంఅయినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంపై జరిగిన దాడిని హిరమండలం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీశుక్రవారం ముక్తకంఠంగా ఖండించారు. భారతదేశంలో ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్రము వచ్చింది అంటే అది కేవలం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగమనీ, అలాంటి దైవంతో సమానమైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం పై దాడి చేయడం చాలా దారుణమని, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మీసాల వెంకట రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు ఏవి సురేష్, మండల వైస్ ఎంపీపీ ప్రతినిధి వంగపండు చిన్నారావు, కొండ రాగోలు సర్పంచ్ ముకాళ్ళ చిన్నయ్య, ఎంఎల్పురం సర్పంచ్ వంజరాపు చిరంజీవి, గొట్టా సర్పంచ్ ప్రతినిధి వంజరాపు జ్యోతి, మండల వైయస్సార్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు పొట్నూరు సింహాచలం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మీసాల రామారావు పతివాడ వెంకటరమణ పతివాడ అప్పలనాయుడు కేలం నరసింహమూర్తి వాకాడ నరసింహారెడ్డి నక్క ఆనందరావు గొట్ట తవిటి నాయుడు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

క్విట్ కార్పొరేట్ అంటూ రైతుల నిరసన ...

విశాలాంధ్ర-టెక్కలి: క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో శుక్రవారం క్విట్ కార్పొరేట్" అంటూ రైతులు రోడ్డు మీద నిరసన కార్యక్రమం నిర్వహించారు. సంయుక్త కిసాన్ మోర్చా, రైతు సంఘాల సమన్వయ సమితి పిలుపు మేరకు టెక్కలి సిఐటియు కార్యాలయం నుండి బయలుదేరి తహశీల్దార్ కార్యాలయం వరకు వెళ్లి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. మోడీ విదానాలు ఫలితంగా రైతులు వ్యవసాయం నుండి స్వచ్ఛందంగా తప్పుకుంటున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఎరువులు సబ్సిడీ కు గత ఏడాది కంటే 24,894కోట్లు, ఆహార సబ్సిడీ కు 7,082 కోట్లు తగ్గిం చేశారని అన్నారు. రానున్న కాలంలో ఎరువులు, పురుగుల మందులు ధరలు మరింత పెరుగుతాయని అన్నారు. పంటల పెట్టుబడి సహాయం పెంచకుండా,కనీస మద్దతు ధర, ఉచిత భీమా అమలు చేయకుండా వ్యవసాయ రంగాన్ని దివాలా తీయిస్తున్నారని కిసాన్ కాంగ్రెసు నాయకులు కోత మధు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు బగాది వాసుదేవరావు మాట్లాడుతూ చిన్న సన్నకారు రైతులను ఆదుకొనేందుకు గతంలో ఇందిర జలప్రభ, ఎన్టిఆర్ జలసిరి పథకాలు ఉండేయని వైయస్ఆర్ జలకళగా గత ప్రభుత్వం మార్పులు చేసిన రైతాంగంనకు ఉపయోగ పడలేదు అన్నారు. బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు, కంపెనీలకు వ్యవసాయాన్ని, భూములు ను అప్పజెప్పే కార్యక్రమం చేస్తుందని కార్మిక సంఘం నాయకులు నంబూరు షణ్ముఖరావు అన్నారు. రైతులను ఆదుకోవాలని,రైతు భూమికి రక్షణ కావాలినీ తెలిపారు. గోబ్యాక్ కార్పొరేట్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం టెక్కలి తహశీల్దార్ కు మెమోరండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పాళిన సాంబమూర్తి, బొడ్డేపల్లి మల్లయ్య, కొల్లి యల్లయ్య, కాంగ్రెస్ రైతు నాయకులు లాయర్ ఆనందరావు,కోట శంకరప్రసాద్,గిరి,ఉర్జాన లక్ష్మణరావు, పలువురు రైతులు పాల్గొన్నారు.

గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలి

విశాలాంధ్ర-నందిగాం: మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పంచాయతీ కార్యదర్శులు సమావేశంలో టెక్కలి డి ఎల్ పి ఓ ఐవి రమణ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని అన్నారు. గ్రామాల్లో తాగునీరు వాటర్ ట్యాంకులు పారిశుధ్య నిర్వహణ కాలువలు పూడికతీత గ్రామాల్లో దోముల నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజారావు పాల్గొన్నారు. మాస్టర్ ట్రైనీ కే సంతోష్ కుమార్, డిల్లేశ్వర్ రావు లు ఉన్నారు.

ప్రతీ ఒక్కరు రాజ్యాంగం గురించి తెలుసుకోవాలి

సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-మెళియాపుట్టి: విద్యార్థి దశనుండే ప్రతి ఒక్కరూ రాజ్యాంగం గురించి తెలుసుకొని, దేశభక్తిని కలిగిఉండాలని టెక్కలి ఇన్చార్జ్ సీనియర్ సివిల్ జడ్జి మరియు ఛైర్మన్ మండల న్యాయ సేవాధికార సంస్థ జె. శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి, మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, శ్రీకాకుళం వారి ఆదేశాల మేరకు శుక్రవారం నాడు మెళియాపుట్టి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ విద్యాలయం మరియు నందిగాం మండలం, మదనాపురం గ్రామంలో గల కస్తూరిబా గాంధీ విద్యాలయంలను టెక్కలి ఇంచార్జి సీనియర్ సివిల్ జడ్జి, చైర్మన్ మండల న్యాయ సేవాధికార సంస్థ జె. శ్రీనివాసరావు సందర్శించారు. పాఠశాలలలోని తరగతి గదులను, విద్యార్థుల జీవన పరిస్థితులను, భవనాలను, గ్రంథాలయాలను, పరిసరాల స్థితిగతులను పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న సదుపా యాలు తదితర వాటిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మదనాపురంలోని కెజిబివి పాఠశాలలోని విద్యార్థినులతో పిల్లలకు స్నేహపూర్వక న్యాయసేవలు వారి రక్షణ పథకం, 2015 పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ విద్యార్థి నులు మంచి ఎదో, చెడు ఎదో, అలాగే గుడ్‌టచ్ బ్యాడ్ టచ్ వాటి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తెలుసుకోవాలని తెలియజేసారు. సందర్భంగా ఆయనతోపాటు మెళియాపుట్టి, నందిగాం సబ్ ఇన్స్పెక్టరులు టి.రాజేష్, మహమ్మద్ అమీర్ అలీ, నందిగాం, మెళియాపుట్టి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమ్య, స్వాతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్

విశాలాంధ్ర-కవిటి: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఇచ్ఛాపురం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ బెందాలం అశోక్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రమైన కవిటి తహసిల్దార్ కార్యాలయం దరిలో నూతనంగా నిర్మాణ పనులు చేపట్టిన కలెక్షన్స్ సెంటర్ ను ఎమ్మెల్యే అశోక్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో రైతులకు రాయితీలు అందక తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొన్నారని అన్నారు.సకాలంలో రైతులకు విత్తనాలు అందజేయక పండిన పంట నిల్వ చేసుకోవడానికి సరైన వస్తువులు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారిని అన్నారు.అన్ని సమస్యలు పరిష్కరించేందుకు తెలుగుదేశం ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని అన్నారు.రైతులు పండించిన పంట నిల్వ చేసుకునేందుకే ఈ కలెక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఉద్యానవన శాఖ అధికారిని మాధవి లత మాట్లాడుతూ ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను ఏఐఎఫ్ నిధులు 15 లక్షల రూపాయల నిధులు వెచ్చించి వెలుగు,ఎఫ్ పీ ఓ ఆధ్వర్యంలో కలెక్షన సెంటర్ నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని అన్నారు.అందులో ఎఫ్ పి ఓ కి 75 శాతం ప్రభుత్వ రాయితీ తో 11.25 లక్షల రూపాయలు సబ్సిడీ అందజేయడం జరిగిందని అందులో సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్ 6 లక్షల రూపాయలు మరియు రాష్ట్రీయ కృషి వికాస్ యోజన రాయితీ 5.25 లక్షలు రూపాయలు రాయితీ అందజేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ బి. మురళీమోహన్, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి,మండల ఉద్యానవన శాఖ అధికారిని మాధవి లత,ఏ పి ఎం గోవింద్, ఉద్యాన విస్తరణ అధికారి టి బాలరాజు, కవిటి వి ఏ ఏ లు సమన్వయ, శ్రీకళ్యాణ్, ఎంపీఈవోలు లలిత, విష్ణువర్ధన్, ఎఫ్ పి ఓ సిబ్బంది,కూటమి నాయకులు పాల్గొన్నారు.

గిరిజన హక్కులను కలరాస్తున్న పాలకులు

విశాలాంధ్ర-మందస: అపరిష్కృతంగా ఉన్న గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని శ్రీకాకుళం జిల్లా గిరిజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి సవర హరికృష్ణ డిమెండ్ చేశారు. శుక్రవారం మందసలో నిర్వహించిన ప్రపంచ గిరిజన దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల హక్కులను పాలకులు కాలరాస్తున్నారని గిరిజన ప్రాంతాలలోని భూములపై రెవిన్యూ యంత్రాంగం సర్వే చేయకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. గిరిజన ప్రాంతం లోని భూములు పారిశ్రామిక వేత్తలు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించుకొని అక్రమంగా రిజిస్ట్రేషన్ లు చేస్తున్నారనీ అన్నారు గిరిజనులు సాగు చేస్తున్న భూములకు ప్రభుత్వం హక్కులు కల్పించాలని పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలనీ కోరారు. గిరిజన ప్రాంతంలోని భూములు పరిరక్షణకై 1/70 చట్టాన్ని అమలుచేయాలనీ గిరిజన ప్రాంతాలను అయిదవ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్‌చేసారు. సదస్సులో సిపిఐ సీనియర్ నాయకులు చాపర సుందర్‌లాల్, గిరిజన సమాఖ్య నాయుకులు సవర ఎంగిలాకు, సవర బుడ్డు, జన్ని కేశవ, సవర కిరణ్, కార్మిక సంఘాల నాయకులు వివి రమణ మూర్తి బి సాంబ మూర్తి, సవర గోపి, సవర పాపుల్లో సవర సుప్రియల్, సవరకోప్పిల్లో సభకు మందస మండలంలోని పలు గ్రామాల గిరిజనులు హాజరయ్యారు.

గురజాపు రాము కి రాష్ట్ర రజక ఫెడ్రేషన్ చైర్మన్ పదవి కేటాయించాలి

రజక సాధికారిక కమిటీ డిమాండ్

విశాలాంధ్ర-రణస్థలం: తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఇప్పటి వరకు విజయనగరం జిల్లాకు రాష్ట్ర రజక ఫెడ్రేషన్ చైర్మన్ పదవి చేపట్టలేదని కావున రాబోయే నామినేటెడ్ పదవుల్లో టిడిపి రజక విజయనగరం పార్లమెంటరీ రాము కి కేటాయించాలని టిడిపి రజక సాధికారిక కమిటి నాయకులు సోపేటి రామారావు, ధర్మవరపు శంకర్, గన్రెడ్డి సింహాచలం, జొన్నాడ భాస్కర్, శీల సురేష్ డిమాండ్ చేస్తున్నారు. శుక్రవారం మండల కేంద్రం లో వారు విలేకర్లుతో మాట్లాడుతూ టిడిపి పార్టీ అభివృద్ధికి, రజక సంఘాలుతో గత 25 ఏళ్ళుగా పనిచేస్తున్నారని, గత ఎన్నికల్లో విజనరగకం పార్లమెంటరీ కన్వీనర్ గా, స్టార్ క్యాంపియినర్ గా పని చేశారని వారు అన్నారు. టిడిపి పార్టీ కి రాము చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర రజక ఫెడ్రేసన్ చైర్మన్ పదవి కేటాయించాలని సిఎం చంద్రబాబు నాయుడుకి, ఐటీ మంత్రి నారా లోకేశ్ కి రాష్ట్ర టీడీపి అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ కి వారు కోరారు.

క్విట్ కార్పొరేట్ పోరాటం కొనసాగించాలి

విశాలాంధ్ర-పలాస: క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో క్విట్ కార్పొరేట్ పోరాటం సాగించాలని పలు ప్రజా సంఘాల నాయకులు పిలుపు నిచ్చారు. సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో దేశ వ్యాప్త నిరసనలకు పిలుపు నిచ్చిన నేపథ్యంలో శుక్రవారం కాశీబుగ్గ పాత బస్టాండ్ వద్ద గల గాంధీ విగ్రహం వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు ఎన్ గణపతి, వంకల మాధవరావు, తామాడ సన్యాసి రావు, మద్దిలి రామారావు, టి అజయ్ కుమార్ లు మాట్లాడుతూ దేశం లో కార్పొరేట్ పాలన సాగుతుంది అని అన్నారు. వ్యవసాయంలో, పారిశ్రామిక రంగంలో,ప్రభుత్వ భూముల్లో,కార్పొరేట్లు గుత్తాదిపత్యం సాగిస్తూ దేశంలో వనరులన్ని కొల్లగొడుతున్నారని విమర్శించారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. క్విట్ కార్పొరేట్ ఉద్యమం మరో క్విట్ ఇండియా ఉద్యమం లా సాగించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు ఎన్ ఢిల్లేశ్వరి, దున్న శ్రీనివాస్, పి కామేశ్వరరావు, యం వినోద్ కుమార్, యం భీమారావు, కె లోకనాదం, జె భాగ్యలక్ష్మి,కె మహాలక్ష్మి,పి నాగేశ్వరావు పాల్గొన్నారు.

చెత్త నుంచి సంపదపై అవగాహన

విశాలాంధ్ర-ఆమదాలవలస: గ్రామాల్లో సేకరించిన చెత్త ద్వారా సంపద సృష్టించటంపై అవగాహ న కల్పించారు. సర్పంచులు మరి యు పంచాయతీ కార్యదర్శుల మూడు రోజుల రిఫ్రెష్మెంట్ ట్రై నింగ్ లో భాగంగా రెండవ రోజు క్షేత్ర స్థాయి సందర్శన అక్కుల పేట గ్రామపంచాయతీ నందు ఎస్ డబ్ల్యూ పి సి షెడ్ వద్ద కల్పించారు. అన్ని గ్రామ పంచాయతీ ల్లో ఎస్ డబ్ల్యూ బి సి షెడ్లు ఉన్నాయని వాటిని వినియోగించి చెత్త ద్వారా కంపోస్ట్ తయారు చేయా లని ఎంపీడీవో ఎస్ వాసుదేవ రావు అన్నారు. సర్పంచులకు మరియు కార్యదర్శులకు షెడ్ నందు సంపద తయారీ విధా నంపై అవగాహనను కల్పించారు. కార్యక్రమమును స్థానిక సర్పంచ్ బొడ్డేపల్లి వసుమతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో పి ఆర్డీ గోవిందరావు సర్పంచ్ లు బొడ్డేపల్లి గౌరీపతి రావు గొండు రమణమూర్తి, సైలా ద దాసు నాయుడు, మొండేటి కూర్మారావు వివిధ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

కేంద్ర ఓబీసి జాబితాలో చేర్పించే బాధ్యత నాది

కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

విశాలాంధ్ర-టెక్కలి: సొండి, శిష్టకరణం, కళింగ కోమట్ల ను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చే బాధ్యత నాదని పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శుక్రవారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలసిన సొండి, శిష్టకరణ, కళింగ కోమటి సంఘ నాయకులకు హామీ నిచ్చారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులతో మాట్లాడుతూ ఇప్పటికే పలు దఫాలుగా కేంద్ర చైర్పర్సన్ తో కలిసి మాట్లాడడం జరిగిందని, అవసరమనుకుంటే మరోసారి చైర్ పర్సన్ తో అన్ని కుల సంఘ నాయకులతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కేంద్ర మంత్రిని సొండి కుల రాష్ట్ర అధ్యక్షులు, కార్యదర్శి రత్నాల కాశీ విశ్వనాథ చౌదరి, సాహుకారి నాగేశ్వరరావు, శిష్ట కరణ సంఘ అధ్యక్షులు ఉమామహేశ్వరరావు, కళింగ కోమటి రాష్ట్ర అధ్యక్షులు బోయిన గోవిందరాజులు మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు హామీ పట్ల సొండి, శిష్ట కరణ,కళింగ కోమటి సంఘ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

నిబంధనలు పాటిస్తూ విక్రయాలు జరపాలి

క్రాకర్స్ దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ (గార): ఫైర్స్‌వర్క్స్, క్రాకర్స్, దీపావళి మందుగుండు సామాన్లు విక్రయించే వారు నిబంధనలు పాటిస్తూ విక్రయాలు జరపాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. మండలంలోని సతివాడ వద్ద ఎస్పీ ఫైర్స్‌వర్క్స్, క్రాకర్స్, దీపావళి మందుగుండు సామాన్లు విక్రయించే షాపును శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ పోలీసు, అగ్నిమాపక, రెవెన్యూ తదితర శాఖల నుంచి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. సుదూర ప్రాంతాలకు వెళ్లి సామాగ్రిని కొనుగోలు చేయకుండా మండల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పవన్ కుమార్, సంతోష్ గార మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సింగుపురం కేజీబీవీని సివిల్ జడ్జి ఆకస్మిక తనిఖీ

- సామాజిక చట్టాలపై పిల్లలకు పరిజ్ఞానం ఉండాలి
- జిల్లా న్యాయశాఖ సేవాధికార సంస్థ, కార్యదర్శి, ఆర్. సన్యాసి నాయుడు

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ వారి ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయశాఖ అధికారి సంస్థ వారి ఆదేశానుసారం సీనియర్ సివిల్ జడ్జి కార్యదర్శి జిల్లా న్యాయశాఖ అధికారి సంస్థ ఆర్.సన్యాసి నాయుడు సింగుపురంలో గల కేజీబీవీని సందర్శించారు. దీనిలో భాగంగా కేజీబీవీ పరిసర ప్రాంతాలను పర్యవేక్షించారు. అనంతరం పిల్లలకు న్యాయపరమైన చట్టాలను వివరించారు. సమాజంలో నడవడిక కొనసాగించాలంటే చట్టాలు తప్పనిసరిగా తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.

జిల్లా విద్యాశాఖలో ఉన్న సమస్యలను పరిష్కరించాలి

డీఈఓ ను కోరిన ఎస్టియు నాయకులు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : జిల్లా విద్యాశాఖలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చెయ్యాలని జిల్లా విద్యా శాఖ అధికారి డాక్టర్ తిరుమల చైతన్య ను ఎస్ టీ యు నాయకులు కోరారు. జిల్లా విద్యాశాఖ అధికారిగా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టినటువంటి శ్ తిరుమల చైతన్య ని ఎస్టీయూ శ్రీకాకుళం జిల్లా శాఖ నాయకులు మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిశారు. శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు ఎస్. వి. రమణ మూర్తి ఆధ్వర్యంలో పలు సమస్యలతో కూడినటువంటి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమణమూర్తి మాట్లాడుతూ 70 శాతం అంగవైకల్యం గల ఉపాధ్యాయులకు పని సర్దుబాటు నుంచి మినహాయింపు ఇవ్వాలనీ, 100 మంది రోలు దాటిన ప్రాథమిక ఉన్నత పాఠశాలకు మిగులు పీఈటీలను సర్దుబాటులో ఇవ్వాలనీ, ఎయిడెడ్ మరియు అంతర్ జిల్లాల నుంచి బదిలీగా వచ్చిన ఉపాధ్యాయులను పని సర్దుబాటు ప్రక్రియలో జూనియర్గా గుర్తించాలని, ఒప్పంద మరియు ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులను (పీఈటి, క్రాఫ్ట్,డ్రాయింగ్) పనిచేస్తున్న మండల పరిధిలోనే సర్దుబాటు చెయ్యాలని, సిఆర్టి లను కొంతమంది ఎంఈఓ లు కేవలం వారి ఆఫీస్ సిబ్బంది గానే పరిగణించి వారి కార్యాలయ పనులు మాత్రమే చేయించుకుంటున్నారనీ, అసలు లక్ష్యమైన ఏకోపాధ్యాయ పాఠశాలల బలోపేతానికి, సింగిల్ టీచర్ సెలవు పెట్టిన సందర్భంగా పాఠశాలకు పంపడం లేదని ఈ విషయంపై డిఇఓ ఎంఈఓ లకు ఏదైనా సమావేశంలో తగు సూచనలు ఇవ్వాలన్నారు. తదితర సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టి ఉపాధ్యాయులకు ఊరట కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ టీ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి పడాల తమ్మి నాయుడు, జిల్లా గౌరవ అధ్యక్షులు సన్యాసిరావు, టౌన్ సెక్రటరీ బొడ్డేపల్లి శ్రీధర్, శ్రీకాకుళం రూరల్ మండలం జనరల్ సెక్రటరీ చింతల రామారావు, కూన శ్రీనివాసరావు, జి .శ్రీనివాసరావు, తేజేశ్వరరావు తదితరులు ఉన్నారు.

అభిమాన సంఘాల సేవలు విస్తృతం చేయాలి

- మహేష్‌బాబు ఓ విలక్షణ నటుడు- ఎమ్మెల్యే గొండు శంకర్
- శ్రీకాకుళం జిల్లా మహేష్‌బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : సినీనటుల అభిమాన సంఘాలు అభిమానం పేరిట చేస్తున్న సేవలు ఆదర్శంగా నిలుస్తున్నాయని, భవిష్యత్‌లో ఈ సేవలు మరింత విస్తతంచేయాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. సినీనటుడు సూపర్‌స్టార్ మహేష్‌బాబు పుట్టినరోజును పురస్కరించుకొని నగరంలోని కిన్నెర థియేటర్‌లో జీఎన్‌వి శ్రీకాకుళం జిల్లా మహేష్‌బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన పుట్టినరోజు వేడుకలు, రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే గొండు శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేష్‌బాబు పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందదాయక మన్నారు. జిల్లాలో రక్తం కొరత ఎక్కువగా ఉందని, అభిమాన సంఘాలు, యువత రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. మహేష్‌బాబు ఓ విలక్షణమైన నటుడు అని, వివాదరహితుడని కొనియాడారు. ఇప్పటికే ఎన్నో సందేశాత్మక చిత్రాలను ప్రేక్షకులకు అందించారని, భవిష్యత్‌లో మరిన్ని మంచి సినిమాల్లో నటించి అవార్డులు సాధించాలని ఎమ్మెల్యే శంకర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన అభిమానులకు మెడల్స్ అందించి అభినందించారు. ముందుగా థియేటర్ ఆవరణలో కేక్ కట్ చేసి అభిమానులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత జిల్లా అధ్యక్షులు మెండ దాసునాయుడు, దుంగ భాస్కర్, బస్వా నాని, శ్రీకాకుళం జిల్లా మహేష్‌బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బస్వా రాజేష్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ఎస్ సురేష్, సెక్రటరీ సరపయ్య, జాయింట్ సెక్రటరీ మహేష్‌బాబు, ట్రెజరర్ ఎం శేషాద్రి, బ్లడ్‌బ్యాంకు మణికంత, మురళీ, రాజు, విశ్వనాథరెడ్డి, రాఖీ, లక్ష్మీకాంత్, చందు, రాముయాదవ్, దాడీ (మాస్టారు), శ్రీను, పి. సాయివరుణ్, సాయి, వెంకీ తదితరులు పాల్గొన్నారు.

బాలికావిద్యతోనే నవ సమాజ స్థాపన

ఆడపిల్లని బతకనిద్దాం- చదవనిద్దాం ఎదగనిద్దాం : ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: నవ సమాజ స్థాపన బాలికావిద్యతోనే సాధ్యమవుతుందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. రూరల్ మండలం సింగుపురం కెజీబీవీ పాఠశాలలో శుక్రవారం ఒన్‌స్టాప్ సెంటర్లపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఎమ్మెల్యే గొండు శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవసమాజ ఆడపిల్లలను చదివించడంతో పాటు, వారి రక్షణకు సమాజం కృషి చేయాల్సిన అవసరముందన్నారు. ఆడపిల్లలు , మహిళలు కష్టం కలిగితే 108, 100, 118,112 నెంబర్ల సమాచారం అందించాలని సూచించారు. బాలికలు ఉన్నత విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని తెలిపారు. బాలికావిద్యను ప్రోత్సహించడానికి తన వంతుగా సహకారం అందిస్తానన్నారు. పిల్లలను స్వేచ్ఛగా ఎదిగేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. వారి బాధ్యత పిల్లలకు భారంగా మారి వారి స్వేచ్ఛను హరించేలా ఉండకూడదని చెప్పారు. ఆపదసమయంలో ఉన్న మహిళలకు ఆపన్నహస్తంగా ఒన్‌స్టాప్ సెంటర్లు ఉపయోగపడతాయన్నారు. బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపులకు పూర్తి అడ్డుకట్ట వేయాలని చెప్పారు. బాలికలకు భరోసా కల్పించేందుకు ఒన్‌స్టాప్ సెంటర్లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. బాలికలకు గుడ్ టచ్... బ్యాడ్ టచ్‌లపై పూర్తి అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకురావాలన్నారు. సమాజం సాంకేతికంగా ఎంతో అభివృద్ధి సాధించిందని అయినప్పటికీ ఆడపిల్లల పట్ల ఇంకా వివక్షత సాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పేదరికం కారణంగా ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో బాల్య వివాహాలు జరుగుతున్నాయన్నారు. బాల్య వివాహాలు రూపుమాపడంతో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో బాలికా విద్యకు కస్తూర్బా పాఠశాలలు నిలయాలుగా మారాయన్నారు. ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యాబోధన ప్రభుత్వం పకడ్బందీగా నిర్వహిస్తున్నదని వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సన్యాసినాయుడు, ప్రిన్సిపాల్, సింగుపురం సర్పంచ్ గుండ ఆదిత్య నాయుడు, కెజీబీవీ అధ్యాపకులు, ఒన్‌స్టాప్ సిబ్బంది, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంపై పచ్చమూకల దాడి

డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం పై దాడిని ఖండించిన మాజీమంత్రి డాక్టర్ సీదిరి

విశాలాంధ్ర-పలాస: వైసీపీ ప్రభుత్వం అధికారంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో సామాజిక న్యాయానికి చిహ్నంగా విజయవాడలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మాణం చేపట్టిన అంబేద్కర్ విగ్రహం నామ ఫలకాలను పచ్చ మూకలు ధ్వంసం చేయడంపై మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఖండించారు. విజయవాడ నడిబొడ్డున సామాజిక న్యాయ మహా శిల్పం మరియు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేర్లను గురువారం రాత్రి కొంతమంది పచ్చ మూకలు ధ్వంసం చేసిన ఘటనను నిరసనగా శుక్రవారం కాశీబుగ్గ బస్టాండ్ ఆవరణ లోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి విగ్రహం వద్ద వైసీపీ నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత అని సమసమాజ స్థాపనకోసం ఎంతో కృషి చేశారని అన్నారు. డా.అంబేద్కర్ ఒక జాతి నాయకుడో, ఒక ప్రాంత నాయకుడో కాదని అందరివాడని డాక్టర్ సిదిరి పేర్కొన్నారు. సామాజిక న్యాయానికి చిహ్నంగా ఏర్పాటు చేసిన అలాంటి వ్యక్తి విగ్రహం వద్ద ధ్వంసానికి పాల్పడడం నాటి ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి పేరును తొలగించడం అత్యంత బాధాకర విషయమని దీనికి తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఇలాంటి హేయమైన చర్యలు మంచివి కావన్నారు. ఇవి పార్టీలను లేదా వ్యక్తులను అవమానపరచడం కాదని, ఇది సామాజిక న్యాయం పైన, రాజ్యాంగంపై జరిగిన దాడిగా భావిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను రెండు విభాగాలుగా వేరు చేయడం ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదానికి కారణమవుతుందన్నారు. ప్రజలను అధికార పక్షం లేదా ప్రతిపక్షం అని విభజించడం సరికాదన్నారు. ఇలాంటి దుశ్చర్యలను ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బోర కృష్ణారావు, మీసాల సురేష్ బాబు, పలాస ఎంపీపీ ప్రతినిధి ఉంగ సాయి కృష్ణ,, మట్ట శ్రీను, బీ.యస్ శ్రీను, కౌన్సిలర్ గుజ్జు జోగారావు, శంకర్ పండ, శిష్టు గోపి, అజయ్, కుమార్, కోటి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నూతన సి.ఐ, శ్రీనివాసరావు

విశాలాంధ్ర-నరసన్నపేట : నియోజకవర్గ ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తిని శుక్రవారం నరసన్నపేట సి.ఐగా నూతనంగా విధుల్లోకి చేరిన జెర్రిపోతుల శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, రమణమూర్తి మాట్లాడుతూ నియోజవర్గంలో శాంతి, భద్రతలకు విఘాతం కల్గకుండా చూడాలని, పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

రాజ్యాంగ నిర్మాత విగ్రహంపై 'కూటమి' మూకల దుశ్చర్య

వైసిపి జిల్లా అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర-నరసన్నపేట: భారత రాజ్యాంగ నిర్మాత, డా.బి.ఆర్.అంబేద్కర్ సామాజిక స్మృతి వన విగ్రహంపై కూటమి మూకలు దుశ్చర్య హేయమైనదని, ఇలాంటి మూర్ఖమైన దాడులు టిడిపి పెద్దల కనుసన్ననలోనే జరుగుతుండటం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టని వైసిపి జిల్లా అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్ విమర్శించారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతూ, విగ్రహానికి పాలాభిషేకం చేశారు. మాజీ ముఖ్యమంత్రి, వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి సుమారు రూ.404కోట్లతో 125అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసి, అందరి మన్ననలు పొందారని అన్నారు. ఇది ఓర్వలేని కూటమి మూకలు రాత్రి సమయంలో విద్యుత్ నిలిపివేసి, విగ్రహాన్ని ధ్వంసం చేయటం సిగ్గుచేటన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రక్కకు నెట్టి, ప్రభుత్వ ఆస్తులను, వైసిపి సానుభూతిపరులపై హత్యలు, అరాచకాలు చేయిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రజలు కూటమి దురాగతాలను గమనిస్తున్నారని, అంబేద్కర్ విగ్రహంపై జరిగిన దాడిని ముక్త కంఠంతో ఖండించాలని కృష్ణదాస్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి, ఆరంగి మురళీధర్, మేజర్ పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకరరావు, వైసిపి ప్రతినిధులు, కరిమి రాజేశ్వరరావు, చింతు రామారావు, పాగోటి రాజారావు, కోరాడ చంద్రభూషణ గుప్తా, సురంగి నర్సింగరావు, ముద్దాడ బైరాగినాయుడు, కణితి కృష్ణారావు, పాగోటి ప్రభాకరరావు, దుల్ల వెంకటరమణ పాల్గొన్నారు.

విద్యాశాఖ చైర్మన్‌గా కొంచాడ సురేష్

విశాలాంధ్ర-మందస: మందస మండలం హరిపురం ఉన్నత పాఠశాల చైర్మన్ కూటమి అభ్యర్థి కొంచాడ సురేష్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం తో శుక్రవారం బీజేపీ మండల అధ్యక్షులు పొందర దిదుష్టి పాత్రో ఆధ్వర్యంలో సన్మానం చేసారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సురేష్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు త్రాగు నీరు, నాణ్యమైన భోజనం అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో డొక్కరి పున్నయ్య, మధుబాబు, దేవానంద్ పట్నాయక్, గౌడో అడ్డి, సవర జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహం ఆవిష్కరణ

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆమదాలవలస మండలం నిమ్మ తొర్లాడ గ్రామంలో అడపా సూర్య నారాయణ ఈశ్వరమ్మ దంపతుల జ్ఞాపకార్థం కోసం ఆయన కు మారుడు వెంకట శివరామ కృష్ణ మాస్టర్ పద్మజలు గాంధీ విగ్రహాన్ని పాఠశాల ఆవరణంలో నిర్మించారు. నిమ్మతొర్లాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవర ణలో హెడ్మాస్టర్ తులసీ బాయి అధ్యక్షతన విగ్రహ ప్రతిష్ఠ చేశారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యా యులు మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి స్వచ్ఛందంగా కార్య క్రమాలు నిర్వహించటం అభినం దనీయమన్నారు. ఈ కార్య క్రమంలో మండల నాయకులు వి.ఉదయ్ కుమార్ సర్పంచ్ ప్రతి నిధి ఎస్.తేజేశ్వరరావు విద్యాక మిటి చైర్మన్ మరియు స్కూల్ సి బ్బంది ప్రైమరీ స్కూల్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నా రు.

11న చింతాడపేటలో సత్సంగం

విశాలాంధ్ర-పోలాకి : ప్రతి నెల నిర్వహిస్తున్న సత్సంగం రేపు ఆదివారం చింతాడపేటలో సత్సంగం నిర్వహిస్తున్నట్లు శ్రీ స్వామి రామయోగి సేవాశ్రమం అధ్యక్షులు బమ్మిడి విశ్వనాథం తెలిపారు శుక్రవారం అయన విశాలాంధ్రతో మాట్లాడారు. 11వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్న సత్సంగమునకు తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచారకర్త శ్రీశ్రీ శ్రీరాము స్వామి ముఖ్య అతిథిగా పాల్గొననున్నట్లు తెలిపారు. జరగబోయే కార్యక్రమంనకు ఆధ్యాత్మిక ప్రియులు హాజరు కావలసిందిగా కోరారు.

ఆలయాల నిర్మాణానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కవిటి: కవిటి బీచ్ రోడ్డులో కొత్తగా నిర్మిస్తున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర ఆలయం కు జగతి గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ లమ్మత. శేషశయనం 25 వేల రూపాయలు, కవిటి బెహరా వీధిలో పునఃనిర్మిస్తున్న జగన్నాథస్వామి ఆలయంకు 10 వేల రూపాయలు ఆర్థిక సాయంను శుక్రవారం కమిటీ సభ్యులకు జనసేన నాయకులు విశ్రాంత డిఎస్పి ఎస్ వి వి ప్రసాద్ రావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో లమ్మత మురళి, ఎం సీతాలు, ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో స్వీట్ దుకాణ యజమాని మృతి

విశాలాంధ్ర-పలాస: కాశీబుగ్గ బ్రాహ్మణ వీధికి చెందిన మురళీధర పాత్రో(62) శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కాశీబుగ్గ రైల్వే గేట్ దిగువన చికెన్ దుకాణంలో మాంసం కొనుగోలు చేసి ఇంటికి తిరిగి వెళుతున్న సమయంలో అదుపుతప్పి ఆర్టీసీ బస్సు కింద పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు కాశీబుగ్గ బస్టాండ్ ఎదురుగా గల స్వీట్ దుకాణాన్ని నడిపేవాడు. మంచి వ్యక్తిగా గుర్తింపు పొందిన మురళీధర్ పాత్రో కు భార్య ముగ్గురు కుమారులు ఉన్నారు. ప్రమాద సంఘటనపై కాశీబుగ్గ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకై పలాస ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

పాముకాటుకు గురైన రామినాయుడును డా.ధర్మాన పరామర్శ

విశాలాంధ్ర-నరసన్నపేట : ఎస్.సి సెల్ మండల అధ్యక్షులు, ఉర్లాం మాజీ ఎంపిటిసి, సతివాడ రామినాయుడును శుక్రవారం పోలాకి జెడ్పీటిసి, డా.ధర్మాన కృష్ణచైతన్య పట్టణంలో ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సంధర్భంగా ప్రభుత్వ వైద్యులతో డా.కృష్ణచైతన్య మాట్లాడుతూ రామినాయుడుకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అలాగే రామినాయుడు కుటుంబ సభ్యులకు త్వరగా కోటుకుంటారని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి, ఆరంగి మురళీధర్, వైసిపి ప్రతినిధులు, కరిమి రాజేశ్వరరావు, చింతు రామారావు, కె.సిహెచ్.బి.గుప్తా, ముద్దాడ బైరాగినాయుడు, సురంగి నర్సింగరావు, రాజాపు అప్పన్న, బొబ్బాది ఈశ్వరరావు, నేతింటి రాజేశ్వరరావు, తోట భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

12న చీపిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

విశాలాంధ్ర-మందస : ప్రతీ సోమవారం సీతంపేట ఐటిడిఎలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఈనెల 12న సోమవారం మందస మండలంలోని చీపి గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని శుక్రవారం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి టి.రాహుల్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం10 గంటలకు ప్రారంభం అవుతుందని, పలాస డివిజన్ లోని అన్ని శాఖలకు చెందిన డివిజన్, మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఐటీడీఏ పీవో ఆదేశించారు.

పలాస జీడి వ్యాపారి కాంతారావుకు అరుదైన గౌరవం

విశాలాంధ్ర-పలాస: పలాసకు చెందిన జీడి వ్యాపారి మల్లా కాంతారావుకు అరుదైన గౌరవం దక్కింది. ఈ నెల 8 నుండి10 తేదీ వరకు కర్ణాటక రాష్ట్రం బెంగళూర్ లో జరుగుతున్న అఖిల భారత క్యాషూ అసోసియేషన్ సదస్సులో భారతదేశంలో జీడీ వ్యాపారము జరుగుతున్న 10 రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు సమావేశమై ఆల్ ఇండియా క్యాషూ అసోసియేషన్ స్థాపించడము జరిగింది. ఈ అసోసియేషన్ లో పలాసకు చెందిన ప్రముఖ జీడీ వ్యాపారి, ఆంధ్ర క్యాషూ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పారిశ్రామికవాడ సభ్యులు మల్లా కాంతారావును వ్యవస్థాపక బోర్డు మెంబర్ గా ఏఐసిఎ ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలాస జీడీ వ్యాపారులకు అరుదైన అవకాశం దొరికింది. పలాస జీడీ వ్యాపారం మరింత అభివృద్ధి చెందేందుకు దోహదపడుతుందని పారిశ్రామిక వాడ జీడి పరిశ్రమల సంఘం అధ్యక్షులు మల్లా రామేశ్వరరావు కార్యదర్శి తూముల శ్రీనివాసరావు కోశాధికారి శాసనపురి శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు తాళాసు శ్రీనివాసరావు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంతారావుకు పారిశ్రామికవాడ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

హక్కుల కోసం నిరంతరం పోరాటం చేయాలి

విశాలాంధ్ర-టెక్కలి : హక్కుల కోసం ఆదివాసులు నిరంతరం పోరాటాలు చేయాలని ఆదివాసి నాయకులు అన్నారు. ఈ సందర్భంగా టెక్కలిలో ఆదివాసి గిరిజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూల నుండి పెద్ద ఎత్తున ఆదివాసిలు హాజరై ఆదివాసి వేషధారణతో ర్యాలీ ని చేపట్టి జయప్రదం చేశారు. అనంతరం,ఆదివాసి నాయకులు మాట్లాడుతూ హక్కుల కోసం నిరంతరం పోరాటం చేయాలని,సంస్కృతి సాంప్రదాయాలు పరిరక్షించాలని శ్రీకాకుళం జిల్లాకు మెలియాపుట్టి లో ఐటిడిఏ నిర్మించాలని, ఆదివాసి ప్రజలకు ట్రైకర్, ఎన్ఎస్టిఎఫ్డిసి, పివీటీజీ రుణాలు, జిల్లాలో నకిలీ బెంతురియా సమస్య, ఆదివాసి సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలి ఇవ్వాలని అన్నారు. అగ్రకులాలు ఆదివాసి తెగలలో చేర్చరాదని ప్రతి గిరిజన గ్రామానికి రోడ్లు,తాగునీరు, మౌలిక సదుపాయాలు, తల్లిదండ్రులను లేని అనాధలకు ఐటీడీఏ వారు అధికార ప్రభుత్వ వారు ప్రతి నెల ఆర్థిక సహాయం చేస్తూ ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు కల్పించాలినీ ఆదివాసి సంఘ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో వరహాల కృష్ణారావు, సవర చొక్కారావు, పెద్దంటి నేపాల్, సవర జగన్ నాయకులు, సవర భాస్కర్ రావు, తరుణ్ నాయక్, మల్లిపురం భాగ్యలక్ష్మి, బెజ్జి ప్రసాద్, హరిపురం ఆనందరావు, జిల్లా నాయకులు, మండల నాయకులు, టెక్కలి టిడిపి మండల అధ్యక్షుడు బగారి శేషగిరిరావు, టెక్కలి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ కనితి కిరణ్ కుమార్, భారతీయ జనతా పార్టీ మోర్చ్ జిల్లా అధ్యక్షులు జాన్ని పరమేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి నీలయ్య, గిరిజన గ్రామాల ఆదివాసిలు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ సమస్యలు పరిష్కారానికి తనవంతు కృషి

- జనసేన పార్టీ ఇంచార్జ్ దాసరి రాజు, జనసేన నాయకులు ఎస్ వి వి ప్రసాద్ రావు.

విశాలాంధ్ర-కవిటి: పంచాయతీ సమస్యలు పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని జనసేన పార్టీ ఇంచార్జ్ దాసరి రాజు, జనసేన నాయకులు ఎస్ వి వి ప్రసాద్ రావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం దూగానపుట్టుగ గ్రామంలో జనసేన పార్టీ ఇంచార్జ్ దాసరి రాజు, జనసేన నాయకులు ఎస్ వి వి ప్రసాద్ రావు పర్యటించి స్థానిక జనసేన నాయకుల ద్వారా గ్రామంలో పాఠశాలలో మౌలిక వసతులు, రోడ్లు, పారిశుద్ధ్య అవసరాలు కోసం వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారం కు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ బైపల్లి ఈశ్వరరావు, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు దివాకర్, జనసేన వీర మహిళ శైలజ, జనసేన నాయకులు సిసింద్రీ,అంగ సురేష్, మనోజ్, హేమ చలపతి, రాజు, దుర్గాప్రసాద్, శివ,హరికృష్ణ, రాకేష్, భాస్కర్, కాళీ, జన సైనికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆశ్రాతో వినియోగదారుల్లో చైతన్యం

- జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: అడ్వకేట్స్ అసోసియేషన్ ఫర్ సోషల్ రెస్పాన్స్‌బులిటీ అండ్ అవేర్‌నెస్ (ఆశ్రా) ద్వారా వినియోగదారుల్లో చైతన్యం కల్పించి వారికి చట్టాలపై అవగాహన కల్పించడం అభినందనీయమని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ అన్నారు. ఆసరా ప్రతినిధులు కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ చాంబర్‌లో గురువారం ఆయనను కలుసుకొని సీఎస్ ఆర్ , ఎన్‌జీఓ సమ్మిట్ 2024 పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెసీ మాట్లాడుతూ ఆసరా ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను, సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రా జిల్లా అధ్యక్షులు గంజి ఆర్ ఎజ్రా మాట్లాడుతూ వినియోగదారుల హక్కులపై పోరాటం, అవగాహన కల్పించడంలో భారతదేశంలోనే ఆసరా అతిపెద్ద సంస్థ అని వివరించారు. జెసీ మాట్లాడుతూ చట్టాలపై అవగాహన లేకపోవడం వలన వినియోగదారులు నిరంతరం మోసపోతున్నారని ఎవరి చెప్పుకోవాలో తెలియని పరిస్థితిలో ఉన్నారని తెలిపారు. కావున వినియోగదారుల హక్కులు, చట్టాలపై వారికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పాఠశాలలు, కళాశాలలు, యూనివర్శిటీలు తదితర వాటిలో విద్యార్థులకు అవగాహన కల్పించాలని, త్వరలోనే ఈ అవగాహన కార్యక్రమాలకు అనుమతి కూడా ఇస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బులిటీలో భాగంగా ఎన్‌జీఓ సమ్మిట్ 2024 పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రా జిల్లా ఉపాధ్యక్షులు గేదెల ఇందిరాప్రసాద్, సీనియర అడ్వొకేట్ జర్నలిస్ట్ ఆకుల కృష్ణ పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-కవిటి: మండలంలో గల డి.గోనప పుట్టుగ,వడ్డి జల్లుపుట్టుగ గ్రామాలకు చెందిన గణపతి మజ్జి,నిరంజన్ సాహులకు అంజనా యూత్ అసోసియేషన్ స్వచ్ఛంద సంస్థ చెరో 5వేల అయిదువందల రూపాయలు విరాళంగా అందజేశారు. నిరు పేద కుటుంబం కు చెందిన గణపతి మజ్జి గత కొంత కాలంగాఅనారోగ్యంతో బాధపడుతున్నారు. అలాగే ఆటో నడుపుతున్న నిరంజన్ సాహుకి కొన్ని రోజుల క్రితం ఆక్సిడెంట్ అయింది విషయం తెలుసుకున్న అంజనా యూత్ అసోసియేషన్ స్వచ్ఛంద సంస్థ ఇద్దరికీ చెరో 5వేల500 రూపాయలు చొప్పున తక్షణ సహాయంగా అందజేసినట్లు తెలిపారు. అలాగే మిగిలిన సంస్థలు కూడా ముందుకు వచ్చి ఆ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, అంజన సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

రక్తదానం చేయండి ప్రాణదాతలగా నిలవండి

- గోడ పత్రిక ఆవిష్కరించిన వాకర్స్ ప్రతినిధులు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ప్రపంచంలో ఎక్కడా దొరకని ఏకైక వస్తువు రక్తం మాత్రమేనని దాని విలువ కట్టడం సాధ్యం కాదని రక్తం ఎక్కడా తయారుచేయలేమని ఇది ముమ్మాటికీ మానవుడి నుండి మాత్రమే లభిస్తుందని వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థ ప్రతినిధులు జి. ఇందిరాప్రసాద్ ఎస్. జోగినాయుడు బి. దేవీప్రసాద్ లు అన్నారు. శుక్రవారం శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో స్టార్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ధర్మశాస్త్రసన్నిధానం ట్రస్ట్ వారు తెచ్చిన గోడ పత్రిక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 11 న ఆదివారం శ్రీకాకుళం నగరంలో పాత బస్టాండ్ వద్ద శ్రీ ధర్మ శాస్త్ర సన్నిధానం ట్రస్ట్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరం లో నగరంలో ఉన్న నడక సంఘాల సభ్యులు అంతా విధిగా పాల్గొని రక్తాన్ని దానం చేయాలని పిలుపు నిచ్చారు. సమాజంలో ప్రతీ ఒక్కరూ విధిగా రక్త దానం చేయండి ప్రాణదాతలగా నిలవండి అంటూ నినాదాలు చేశారు. శ్రీకాకుళం జిల్లాలో ఉన్న ఎందరో అనారోగ్యంపాలు అవుతున్న పిల్లలకు గాయపడిన వారికి లేదా శస్త్ర చికిత్సలు చేసుకునే వారికి ప్రాణదానం నిలిపే వారు అవుతారని అన్నారు. మానవ సేవయే మాధవ సేవ అనే నినాదంతో పనిచేస్తున్న శ్రీ ధర్మ శాస్త్ర సన్నిధానం ట్రస్ట్ ప్రతినిధులు అంతా ప్రాణ దాతలగా నిలుస్తారని మీ నిస్వార్థ సేవలు నిరుపమానమని కొనయాడారు. ఈ కార్యక్రమంలో స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు మరియు శ్రీ ధర్మ శాస్త్ర సన్నిధానం ట్రస్ట్ ప్రతినిధులు బరాటం సంతోష్. పి. నాగేశ్వర రావు, అంధవరపు సంతోష్, పట్నాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.